సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 29, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# వాహన తనిఖీలో 11 కోట్ల 7 లక్షలు

## - జిల్లా ఎస్పీ చందనా దీప్తి



*నల్గొండ జిల్లా బ్యూరో*

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తూ 11 కోట్లకు పైబడి నగదు,మద్యం,ఇతర వస్తువుల, స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి %శ్రూా% గారు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంటనిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్ పాండ్, నాగార్జున సాగర్ అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమని అన్నారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్.హెచ్ 65 పై కేతపల్లి టోల్ ప్లాజా,చిట్యాల పోలీసు స్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసు స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో మిగతా 2లో

# పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్





అడవిదేవులపల్లి, మేజర్న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పొదిల శ్రీనివాస్ అధ్యక్షతన అడవిదేవులపల్లి మండలంలో ఆదివారం నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి గారు గత నలభై ఏళ్లుగా ఈ రాష్టానికి మన జిల్లాకి ఎన్నో సేవలు చేసారు. ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేసారు వారి తనయులు కుందూరు రఘువీర్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించి వారికి మనం బహుమతిగా ఇవ్వాలని కోరారు. మన నల్గొండ పార్లమెంట్ స్థానంలో మనం గెలిపించే మెజారిటీతో డిల్లి అధిష్టానం మన నల్గొండ వైపు చూసేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రామవత్ బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేవచింతనతో మానసిక ప్రశాంతత

## - జమస్తాన్‌పల్లిలో ఘనంగా సీతారాముల ధ్వజస్తంభ బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు

## - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్న్యూస్ : దేవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జమస్తాన్‌పెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ చంద్రస్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలలో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికి సీతారామ చంద్రస్వామి అనుగ్రహం బొడ్రాయి ప్రతిష్టా అనుగ్రహం కలిగి అష్ట ఐశ్వర్యం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. పాడి పంటలు పండి గ్రామస్తులందరూ సుభిక్షంగా పండాలని కోరారు. గత రెండు రోజులుగా జమస్థాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన సీతారామచంద్రస్వామి వేడుకల్లో గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ఒడిబియ్యం పోసి పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో బొడ్రాయి ప్రతిష్టా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ వేడుకలు, బొడ్రాయి ప్రతిష్టా ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో యంత్ర ప్రతిష్టతో పాటు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించమన్నారు. గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని తన భక్తిని చాటుకున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, జమస్తాన్ పెల్లి మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి గౌడ్, మునుగోడు మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల స్వామి గౌడ్, ముంత లింగస్వామి, ముంత వంశీ, ముంత హేమంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతోయాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది.ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతు న్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 59,34,193.

# కొత్తపల్లిలో బీజేపీ ప్రచారంలో అభ్యర్థి సైదిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నల్లగొండ మండల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సమావేశంకు విచ్చేసిన పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైధిరెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిను, బిజెపి నాయకులును కోలాటలతో కోలాహాలంగా స్వాగతం పలుకుతున్న ప్రజానీకం ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎలక్షన్ల ప్రచారంలో రాహుల్ గాంధీ పేరు చెప్పకుండా ఉండాలి చెప్తే ఓట్లు వేయరు ఇక్కడ అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి పేరు గాని ఇంకొక పేరు చెప్పండి రాహుల్ గాంధీ పేరు చెపితే ఓట్లు వేసే పరిస్థితిలో దేశ ప్రజలు లేరని కాంగ్రెస్ నాయకులకు కూడా తెలిసిపోయింది అందుకని కాంగ్రెస్ ఓట్ల కోసం రాహుల్ గాంధీ పేరు కూడా చెప్పుకోలేని నీచ స్థితికి దిగజారిపోయింది. కాంగ్రెస్ పార్టీ ఒకవేళ అధికారంలోకి వచ్చిన అభివృద్ధి కుంటుపడిపొద్ది కాంగ్రెస్ వస్తే స్కాములు దోచుకోవడం తప్ప అభివృద్ధి ఉండదు కాంగ్రెస్ వస్తే వారసత్వ పాలన తప్ప ఈ దేశానికి వరిగేది ఏంలేదు దేశం బాగుపడాలంటే మన భవిష్యత్తు తరాలు బాగుపడాలి అంటె మోడీ మూడో సారి అధికారంలోకి రావాలి బిజెపి అధికారంలోకి రావాలంటే మీరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 400 సీట్లలో మన నల్లగొండ యంపి సీటు ను కూడా ఉండేలా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతా రెడ్డి శ్రీదేవి రెడ్డి, పార్లమెంట్ కో- కన్వీనర్ పిల్లి రామరాజు, భువనగిరి అసెంబ్లీ ప్రబారి పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్, గడ్డం మహేష్, యువ మోర్చా అధ్యక్షుడు వంగూరి రాఖి, అసెంబ్లీ కన్వీనర్ గాయం భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చామకూరి మహేష్, కొత్తపల్లి ప్రమోద్, కొత్తపల్లి భూత అధ్యక్షుడు జిల్లపల్లి రాజశేఖర్, మండల కోఆర్డినేటర్ ముత్యాల నాగరాజు, కొత్తపల్లి వెంకట్, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, యువమోర్చా మహిళా సెల్ కన్వీనర్ అనుముల దేవి, దుబ్బాక మల్లేష్, ముత్యాల శంకర్ రెడ్డి, శ్రీకాంత్, వినోద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



### కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి

# చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ తీసుకుంటుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారు కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాదిగ జాతికి వారి సంక్షేమం, వారి అభివృద్ధి, రాజకీయ అవకాశాల కోసం నేను వారి పక్షాన ముందుండి పనిచేస్తానని, మాదిగ ప్రజలతో నాకు దగ్గర సంబంధాలు ఉన్నాయని, వారి అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని, నన్ను మీరు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని మాదిగ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల, పాలనలో మాదిగలను అణచివేసింది. మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, దళిత బంధు పేర్ల మీద కోట్ల రూపాయలు కొల్లగొట్టి వారి సంక్షేమాన్ని మరిచినారు .అధికారులను ఉన్నప్పుడు దళితులకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తుకు వస్తున్నాయా .ఇప్పుడు దళిత అభివృద్ధి గుర్తుకు వస్తుందా కేసీఆర్ అనే వాడు మాదిగలను తెలంగాణ రాష్ట్రంలో వంచించాడు .10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను మాదిగలకు అందనీయకుండా దూరం పెట్టాడు. కేసీఆర్ పచ్చి మోసకారి .ఇప్పుడు శ్రీరంగనీతులు చెబుతున్నావా .సబ్ ప్లాన్ ఎస్సీ డెవలప్మెంట్ శాఖలో ఉన్న వేలకోట్లు ఏమయ్యాయి కేసీఆర్. మా డబ్బులు ఎవరి పాలు చేశారు. దొంగతనంగా దారి మళ్లించి వేలకోట్ల రూపాయలు దోచుకుని దాచుకున్నది వాస్తవం కాదా. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు నీ దగ్గర రూపాయకి కూడా గతి లేదు నీకు లక్షల కోట్ల రూపాయలు ఎట్లా వచ్చాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగా నున్న రేవంత్ రెడ్డి గారికి అప్పీల్ చేస్తున్నాము. గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలను దోపిడీ చేసిన కేసీఆర్ పైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కలర్ ఫుల్ మోడీ కద్దర్ బట్టల జోడి మ మీకు ఎదురే లేదనుకొని తిరుగుతున్న మాదిగ ద్రోహి తెలంగాణ రాష్ట్రంలో నీకు ఓట్లు ఎట్లా పడతాయి అనుకుంటున్నావు. 10 సంవత్సరాల మీ కేంద్ర ప్రభుత్వ పాలనలో మా వర్గాలను ఎన్నో రకాలుగా దాడుల మీద దౌర్జన్యాల పేరుమీద అత్యాచారాలు చేసి, అంటరాని కులం పేరుతో ఇంకా ఉరవతల పెడుతున్న ఓ కేడి నువ్వు రాకుమా పల్లెలకు .మీరు చేసిన అఘాయిత్యాలు మా కళ్ళ ముందు కదలాడుతున్నాయి. మరిచిపోలేని గుండెల గాయాలు కసితో రగులుతున్నాయి .ఇప్పుడు కొత్త నాటకాన్ని మొదలు పెడుతున్నారు .దళితుల సంక్షేమం, దళితుల అభివృద్ధి ,అంటూ ఎస్సీ వర్గీకరణ నాతోనే సాధ్యమంటూ పగటి వేషగానిలాగా మోడీ బయలుదేరాడు. ఓ తెలంగాణ ప్రజలారా ఆలోచించండి. ఈ మతోన్మాదులను ఓడించండి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్, జనగామ జిల్లా ఇన్చార్జ్ కన్నారం పరశురాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘపాక ఏసోబు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ నల్ల నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నాగరాజు, ఆలేరు నియోజకవర్గం బూసి మహేష్ బొట్ల శ్రీను సంగి స్వామి భైరపాక సురేష్, గంగారం రమేష్, ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చందనపల్లిలో సమ్మర్ క్యాంపు ప్రారంభం చేసిన సైదులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రాథమికోన్నత పాఠశాల చందనపల్లిలో హెచ్.ఎం యు.టీ.ఎఫ్ నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో భాగంగా స్పోకెన్ తరగతులు ప్రారంభం. నల్లగొండ మండలంలోని చందనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా సమ్మర్ క్యాంపులో భాగంగా పేద విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవాలని తపనతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సైదులుతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించిందని ప్రతి తల్లిదండ్రి కూడా తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించాలనే కోరిక బలంగా పెరిగిందని అందుకే అందుకే ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువుల కొరకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సమాజంలో ఇంగ్లీష్ ఒక ప్రాదాన్యత పెరిగిందని విద్యార్థులు వేసవికాలంలో ఎండలకు తిరగకుండా ఉదయం 7 గంటల నుంచి 9:00 వరకు ఈ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చందనపల్లి పాఠశాలలో ఉచితం గా నిర్వహించబడతాయని విద్యార్థులంతా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఉపయోగించుకొని ఇంగ్లీషులో మాట్లాడాలని సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాలడుగు పద్మ పద్మ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పిల్లల చదువు కోసం ఎండాకాలంలో కూడా సెలవులు ఉపయోగించుకోకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ తరగతు వల్ల విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడి వారి విజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి, గేర నర్సింహ, నల్లగొండ మండల ఉపాధ్యక్షులు రాగి రవీందర్ విద్యార్థుల తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్‌ను గెలిపించండి

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అబద్దాలా వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు తగిన బుద్ది చెప్పే విధంగా బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ప్రజలను కోరారు. సంగేమ్, కొత్తగూడెంలో పార్టీ ముఖ్యలతో మాట్లాడి 1వ తారీఖున జరిగే మండల పార్టీ జనరల్ బాడీ మీటింగును. 3వ తారీఖునతుంగతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ రోడ్ షో కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పూన్య రవి నాయక్, రాములు రవి, కరుణాకర్, ఉప్పలయ్య, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టు ధరణిలో అవినీతి ఫోన్ టాపింగ్ వ్యవహారంలో త్వరలోనే కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావులు జైలుకెళ్లడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరారు. వారందరినీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు మూకుమ్మడిగా ఓటేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ వస్తే తమ బతుకులు మారుతాయని ఎదురుచూసిన ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశే కల్పించిందని ఆయన అన్నారు. కెసిఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల ఊబిలో చిక్కుతుందని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికలలో నుండి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫోన్లు టాపింగులు చేసి పోలీస్ వాహనాల్లో డబ్బులు తరలించి బిఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని అన్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి లేదని కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. కనీసం 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో ఎంత పెద్ద మనుషులు ఉన్నా శిక్ష తప్పదని హెచ్చరించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్‌యూ ఐ, యూత్ కాంగ్రెస్ లో నుండి పార్టీలో కీలకంగా పనిచేశాడని తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ, నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలో 11 కోట్ల 7 లక్షలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 11 కోట్ల పైబడి నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# వికలాంగుల ఆశ్రమంలో అల్పాహారం అందజేత

### వాసవీ విజయం ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : యాదా అభిలాష్, లావణ్య దంపతలు కుమార్తె యాజా జశ్రిత పుట్టిన రోజు సందర్భంగా వాసవీ క్లబ్ విజయం వారి చేతుల మీదుగా శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యాదా జశ్రిత జన్మదినం సందర్భంగా వికలాంగులకు అల్పాహారం, స్వీట్లు, పండ్లు పంపిణీకి సహకరించడం అభినందనీయం అన్నారు. చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్ బాబు, జవ్వాజి చిన్న దుర్గాప్రసాద్, యాదా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్య

29-04-2024 సోమవారం

# మహిళా శక్తి చైతన్యమే సమ సమాజ నిర్మాణం

## సునీత రామ్మోహన్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా మాతృశక్తి దుర్గావాహిని ఒకరోజు అభ్యాస వర్గ స్థానిక వైఎస్ఆర్ గార్డెన్‌లో బొక్క అరుణ్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య వక్త విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మాతృశక్తి దర్గా వాహిని పనిని కార్యకర్తలు ఇంకా విస్తృతంగా ముందుకు తీసుకోవలసిన అవసరం ఉందని సమాజంలో అధిక సమస్యలకు పరిష్కారం చూపే సత్తా మహిళ శక్తికే ఉందని తెలిపారు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సనాతన ధర్మంలో నారీ శక్తికి ఎంతో ప్రాముఖ్యత ఉందని దానిని గుర్తించి తగువిధంగా ఉపయోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది ఇప్పుడున్న పరిస్థితుల్లో పాశ్చాత్య ధోరణుల ద్వారా వికృత చేష్టలతో నారీశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు అట్టి శక్తులకు అవకాశం ఇవ్వకుండా నేటి యువతులు శక్తి ఆరాధన ద్వారా నారీశక్తిని గౌరవించుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలి ప్రతి మహిళ యువతులు సత్సంగాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నరసింహమూర్తి గారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత శక్తి మహిళా శక్తి అని మహిళలు యువతులు శక్తి రూపం దాల్చి సనాతన ధర్మాన్ని ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ ప్రాంత సంయోజిక పద్మశ్రీ గారు మహిళలకు మార్గదర్శనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రాంత సహ సంయోజిక శ్రీవాణి, నల్గొండ విభాగ్ సంయోజిక సత్యవతి భాగ్యలక్ష్మి విభాగ్ సంయోజిక జ్యోతి, సహ సంయోజిక అరుంధతి మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య, దంత సుమిత్ర సత్యలక్ష్మి, జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి తోట భాను ప్రసాద్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ చామ రవీందర్ పట్టణ కార్యదర్శి సాల్వేరు వేణు భింగి భరత్ బజరంగ్‌దళ్ పట్టణ కన్వీనర్ నమిలె నవీన్ శివ పూస శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దైవానుగ్రహం పొందాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దైవానుగ్రహం పొందాలి అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో నూతన సీతారామాంజనేయుల దేవాలయం ప్రారంభోత్సవం, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ఆంజనేయ స్వామి అనుగ్రహం బొడ్రాయి పండుగ అనుగ్రహంతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు ఈదులకంటి కైలాస్, గ్రామ నాయకులు పంతంగి స్వామి గౌడ్, పంతంగి నర్సింహ, జాజుల స్వామి పాలకూరి నర్సింహ గౌడ్, బిసి సంక్షేమ సంఘం నాయకులు పానుగంటి విజయ్, బూడిద మల్లిఖార్జున్, జాజుల భాస్కర్, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ భర్త పంతంగి పద్మ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌ను సత్కరించారు.



# బిజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బిజెపి జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్ ఆదివారం మండల కేంద్రంలోని టిఫిన్ సెంటర్ వద్ద బోండాలు వేస్తూ విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ విజయకేతనం ఎగరవేస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానిగా మోది కావకని యావత్ భారతదేశం మొత్తం కోరుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ఏర్పుల నాగేష్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి సాజీదు, మేకల మహేష్, గోళన్కొండ శివ, వట్టి కోటి గణేష్, యాట నరేష్, రేవెల్లి అనిల్, బొడ్డు మణిదీప్, దొమ్మాటి సిద్దు, ఎండి నవీద్, బొజ్జ దయాకర్, కె.శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ముచర్ల యాదగిరి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కేంద్రములోని సాయి రాఘవేంద్ర పంక్షన్ హాల్‌లో నసర్లపల్లి గ్రామానికి చెందిన పంబాలి పుష్పలత రాజ్ కుమార్ కుమారుడు రుద్వేద్ మొదటి పుట్టిన రోజు వేడుకలో ముచర్ల. యాదగిరి, అంగిరేకుల నాగభూషణం పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి ఎంపీటీసీ చెట్టిపల్లి రాములు కిష్టమ్మ, చింతపల్లి ఎంపీటీసీ 1 నల్లవెల్లి సదానందం, నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్, గువ్వల. శ్రీనివాస్ రెడ్డి, దాసరి మల్లయ్య,నల్ల వెంకటయ్య, జంగిటి క్రిష్ణ, షేక్ ఇమామ్, నసర్లపల్లి డీలర్ వెంకటయ్య, మల్గం బచ్చయ్య, కటామోని వెంకటేష్ పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మదనాపురం సిద్దాల ధశరథ గార్డెన్స్ లో కుర్మేడు గ్రామానికి చెందిన పొలమోని తిరుపతమ్మ యాదయ్య కుమార్తె అపర్ణ సాయి కుమార్ వివాహం. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన కుర్మేటీ లక్ష్మి దేవి వెంకటరమణ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం. చింతపల్లి మండలం కేంద్రములోని సాయి రాఘవేంద్ర పంక్షన్‌హాల్‌లో నసర్లపల్లి గ్రామానికి చెందిన పంబాలి పుష్పలత రాజ్ కుమార్



కుమారుడు రుద్వేద్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి డీలర్ వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్య, కురుమేడు ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, మేకల వెంకటయ్య యాదవ్, నాదిరి శ్రీశైలం, ఎర్ర జగన్, సిమర్ల కృష్ణ యాదవ్, చిట్టెమ్మ పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ ఇన్చార్జిగా మహమ్మద్ రఫీ



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఇన్చార్జి తెలంగాణ ఆదేశానుసారం చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ రఫీని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఇన్చార్జిగా ఆదివారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి ఖిల్లా పైన కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాపగర్హి, వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మీ, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ, మోగుదాల రమేష్, ఖమ్రుద్దీన్, ఫరాజ్, ఆరిఫ్, రియాజ్, ఎజాస్ పాషా, కరీం, ముఖిద్, ఉస్మాన్, ముజాహిద్ పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రామలక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కరాలు అందజేశారు. అన్నెం నరసింహారెడ్డి, స్రవంతి, అన్నెం పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించి సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు, గురుకుల లెక్చరర్ బుడిగ వీరబాబు, భాస్కర్, ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి, ఎన్ఆర్ఐలు బాలనాగిరెడ్డి, నరసింహారెడ్డి, వీరనాగిరెడ్డి, పెద్దలు లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, పాపిరెడ్డి, వెంకటనరసయ్య, శ్రీను పాల్గొన్నారు.

### చౌటుప్పల్‌లో

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

### బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్‌లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీద మల్లేష్, బొడిగె అరుణ బాలకృష్ణ, సుల్తాన్ రాజు బిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. వారందరినీ పార్టీ కండువాలు కప్పి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీపీ తాడురి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, మొగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మాదిగ మహాకూటమి మద్దతు

### గోసంగి శ్రీను

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రఘువీర్ రెడ్డిని గెలిపించండని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి పిలుపు మేరకు నల్గొండ జిల్లా పట్టణ కేంద్రంలో తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు మహాకూటమి జిల్లా కన్వీనర్ గోసంగి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో మహాకూటమిలో భాగస్వాములు అందరూ ఏకగ్రీవంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతిని అడ్డం పెట్టుకొని వివిధ రాజకీయ పార్టీలకు గంపగుత్తగా ప్రతి ఎలక్షన్లలో బేరాలాడినటువంటి ఉమ్మడి ఎమ్మార్పీఎస్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకులైన మాల సామాజిక వర్గానికి అవకాశాలు కల్పిస్తూ మాదిగ జాతిని 10 సంవత్సరాలుగా అవమానపరిచి, అనచివేసినటువంటి డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తిని బర్తరఫ్ చేసి పది సంవత్సరాలలో ఏ ఒక్కరోజు మాదిగల గురించి మాట్లాడకుండా మాదిగలకు కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించకుండా వంచించిన బిఆర్ఎస్ పార్టీ అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వంద రోజుల్లోనే చేస్తామని పది సంవత్సరాల్లో కూడా వర్గీకరణ ఉసేత్తని బిజెపి పార్టీని చిత్తచిత్తుగా ఓడించి గతంలో ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ఉషామేహర కమిషన్ నుంచి మొదలుకుంటే అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లి మాదిగల అనుకూలమైన రిపోర్టుని కేంద్రానికి సమర్పించి నేటికీ వర్గీకరణకు కట్టుబడినటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మహాకూటమి తీర్మానించడం జరిగింది. దీనిలోభాగంగా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ప్రతినిధులు ఈ నెల 21 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి మాదిగ జాతికి రావాల్సినటువంటి అవకాశాలను ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వాములను చేసి మాదిగ జాతిని ఆదుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇట్టి మెమోరాండం పై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకి కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అండగా నిలుస్తుందని భవిష్యత్తులో మాదిగ జాతిని అభివృద్ధిలో నడపవంలో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు హామీ ఇవ్వడం జరిగింది కాబట్టి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కొందరు రఘువీర్ రెడ్డిని మాదిగ జాతి యావత్తు అండగా నిలబడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

### చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడిగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, ఆదివారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, భువనగిరి ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి కోసం బాటలు వేసుకుందాం అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న కేసీఆర్‌ను ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. బీజేపీ కులం, మతం పేరుతో ఓట్లు అడుగుతున్నారని, మళ్ళీ వాళ్లకు ఓట్లు వేస్తే రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.దేశంలో సంక్షేమపాలన కొనసాగాలన్నా, ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. గత సార్వత్రీత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించిన కాంగ్రెస్ కార్యకర్తలే ఎంపీ ఎన్నికలలో సైనికులు వలె పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో చౌటుప్పల్ మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఉబ్బు వరమ్మా వెంకటయ్య కుమారుడి వివాహానికి భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన పట్టు వస్త్రాలంకారణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గం, మూటకొండూర్ మండలం, ఆదివారం మహలక్ష్మీ గార్డెన్‌లో ఆత్మీయులు, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ అనంతుల జంగారెడ్డి కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకారణ మహోత్సవ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, నాయకులతో కలిసి హజరై అశిర్వాదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, నాయకులు శ్రీ పైల్ల సత్యనారాయణ రెడ్డి, భూమండ్ల ఐలయ్య, ఎగ్గిడి క్రిష్ణ, ఎత్తిరి బాలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామస్తులకు ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మోడీ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి మరియు గతంలో భువనగిరి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ పనిచేసిన సమయంలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధికి సంబంధించిన ప్రచార కరపత్రాలను వారు పంపిణీ చేశారు, బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్ మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పులుసు వెంకటనారాయణ, పూసపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంబటి రమేష్, మాజీ ఎంపీటీసీ పులిపంపుల సైదులు, ఉప్పుల లింగయ్య యాదవ్, పొడేటి సాయికృష్ణ, బొంకూరి నవీన్, వీరయ్య, వెంకన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణల సభ



చండూరు, మేజర్‌న్యూస్ : సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29 సోమవారం సాయంత్రం 5 గంటలకు రవీంద్ర భారతి హైదరాబాదులో సాహితీ మేఖల పలు పుస్తకాల ఆవిష్కరణ సభ ఏర్పాటు చేసిందని సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య తెలిపారు. ఈ సంస్థ సభ్యులైన సుందర దేశికులు రచించిన సుందరారామం అనే పద్యగేయకావ్యం, వరద దేశికులు రచించిన శ్రీకృష్ణ మృతం, వరదానందలహరి పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను శనివారం సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న బిక్షమయ్య, సభ్యులు సుధీర్ బాబులు చండూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహితీ మేఖల సంస్థ చండూరులో ఏర్పడి నేటికీ 90 సంవత్సరాలు అయ్యిందని, తెలంగాణలోని మొట్ట మొదటి సంస్థగా చరిత్ర సృష్టించిందన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో తెలుగు భాష తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ మసన చెన్నప్ప, డాక్టర్ శ్రీ రంగాచార్యులు, సాహితీ మేఖల సంస్థ అధ్యక్షులు అంబటిపూడి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పుస్తక సమీక్షకులు డాక్టర్ ఇడుకుడ సచ్చిదానంద పాల్గొంటారని, సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతాం : మాల సంఘాల జేఏసి




సోమాజిగూడ/ మేజర్ న్యూస్:ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని పరిరక్షించు కునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం సైనికుల్లా పాటు పడతామని మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ ఛైర్మన్ రామచందర్ మాట్లాడారు. గత పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ దేశాన్ని అభివృాఎద్ధి చేయకపోగా ప్రజల మధ్య విద్వేషాలు సృాఎష్టిస్తుందని మండిపడ్డారు. దేశంలో పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్య, 2014 ముందు బిజెపి పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా మత విద్వేషాలు నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత బహుజన పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహం అనంతరం గుర్రంపై ఊరేగింపుగా వెళుతున్న దళిత యువకుల్ని సమయంలో అతి దారుణంగా హత్య చేసిన ఘటనలు యావత్ దళిత సమాజం మర్చిపోదని చెప్పారు. 400 సీట్లు గెలిస్తే దేశ రాజ్యాంగాన్ని మారుస్తాం ,మనువాద రాజ్యాంగాన్నీ అమలు పరుస్తామని బహిరంగంగా చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ఆట కట్టిద్దాం అత్యుత్తమ రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం అంటూ ఆయన పిలువునిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలువు కోసం వారి పక్షాన తాము ప్రచారం చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో కన్వీనర్ నల్లోల కనక రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాల పల్లి రవి , వర్కింగ్ ప్రెసిడెంట్ గుడి మల్లె వినోద్ కుమార్, బరిగేల వెంకట స్వామి ,టి. బాల కృాఎష్ణ , పాలడుగు శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను బీసీఎలో చేర్చొద్దు

### తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ముదిరాజ్ ల పై ప్రేమ ఉంటే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి కులాభివృాఎద్ధి కి కృాఎషి చేయాలి కానీ వేరే కులాల రిజర్వేషన్ దెబ్బతినేలా నిర్ణయాలు తీసుకోవడం తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీసీ ఎ లోని 57 కులాల ప్రతినిధులు కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి మాట్లాడుతూ బీసీ (డి )లో ఉన్న ముదిరాజ్ లను బీసీ(ఎ) లో చేర్చ డానికి తన శాయశక్తులా కృాఎషి చేస్తానని ముఖ్యమంత్రి అనడం తమకు అన్యాయం చేయడమే నని అని వారు వాపోయారు. ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా ముఖ్యమంత్రి ఇలా మాట్లాడటం అన్యాయం అని, బీసీ ఎ లో ఉన్న 57 కులాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట వెనక్కి తీసుకోవాలని లేదంటే రానున్న ఎన్నికల్లో 57 కులాల వారు కాంగ్రెస్ కు బుద్ధి చెవుతామన్నారు. ఆ ఆలోచన విరమించక పొతే త్వరలో 57 కులాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సదానంద్, బాగయ్య, నరహరి, నర్సింహులు, శివరత్నం స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు ఆదివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస కాలనీలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు సమావేశమై కాలనీ సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ త్రాగు నీరు సమస్యలను కార్పొరేటర్ గారి దృాఎష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నివాసాలు పెరిగి డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అతిత్వరలో డ్రైనేజీ లైన్ సెక్షన్ చేయించి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృాఎషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృాఎష్టికి తీసుకొచ్చారు. స్పందించిన వెంటనే కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆదర్శ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ విషయమై కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, కాలనీలో ఎన్ని మీటర్ల డ్రైనేజీ లైన్ కావాలో ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతే నగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్, జహీర్ భాయ్, కన్నయ్య, అశోక్ , ఉమావతి గౌడ్, రహిమ , కుమార్, బాలమణి పాల్గొన్నారు.



గౌరీ సంఘం ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ ఆలయం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు నిర్వహిస్తున్న నూకాంబిక అమ్మవారి బోనాల ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జి.ప్రభాకర్, భాస్కర్, యాదగిరి, మోజెస్,శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, కె.కిషోర్, శ్రీనివాసరావు, గణేష్, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'గురు బ్రహ్మ,గురు విష్ణు'...నృత్యగురువు ఆర్.ప్రసన్నారాణి!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ప్రముఖ కూచిపూడి నృత్యగురువు డాక్టర్ ఆర్.ప్రసన్నారాణి(కూచిపూడి హెచ్ఓడీ,శ్రీత్యాగరాయగమ్యూజిక్,డ్యాన్స్ కాలేజీ రాంకోఠి) పుట్టినరోజు వేడుకలు శిల్పారామంలో ఘనంగా జరిగాయి. గురువు పూర్వ,వర్థమాన విద్యార్థులు పాల్గొన్నారు.అష్టల క్ష్మీస్తోత్రం-నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నందిని( విష్ణుమూర్తి),ఖుషీ(లక్ష్మీదేవి), డా.ఝాన్సీరామ్,డా.కృష్ణకుమారి,డా.ప్రవీణ, డా,మనస్విత, చైల్డ్ సైకాలజిస్టు టీవీశిరీష,లాయర్ సులోచన, శ్రీజ-అష్టలక్ష్మి లుగా ఈ నృత్యప్రదర్శన మనోహరంగా సాగింది.నృత్యగురువు ఆర్.ప్రసన్నా రాణి -ధనలక్ష్మి అవతార ప్రదర్శనలో ప్రత్యేక ఆక ర్షణగా నిలిచారు.

## యాకుత్‌పురా నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్..



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ ఆదివారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని బడా బజార్‌లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఎన్నికల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులనుకల్సి పాత బస్తీ అన్నింటా అభివృద్ధి చెందాలన్న నిరుద్యోగ సమస్య,విద్యా,వైద్య ఆరోగ్యం,ఉపాధి, విద్యుత్,డ్రైనేజీ,రోడ్లు తదితర సమస్యలు తీరాలంటే హస్తం గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి శుభకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్.నేత కొమ్ముల నరేందర్.....




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి,బి. ఆర్.ఎస్.వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.ను మర్యాద పూర్వకంగా బి.ఆర్.ఎస్.రాష్ట్ర నే, బాబూ జగ్జీవన్ రామ్ ఏడ్యుకేషనల్ సోసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్‌కల్సి పార్టీ ఆవిర్భావ శుభకాంక్షలు తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఏన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయం

### అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ .



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ ధీమావ్యక్తం చేశారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కాని ఆరు గ్యారంటీలంటూ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు విసుగెత్తిపోయారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. గత ఏప్రభుత్వాలు తీసుకరాని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత తొలి సీఎం కే సీఆర్‌దేనన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, నాయకులు మొగిలిపాక పర్శరాములు, సాదిక్, నర్సింహు లు, డాక్టర్ రాజు, కొమురయ్య, మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రాజస్తాని ప్రవాసీ సమ్మేళన్ కార్యక్రమంలో పాల్గొన్న బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత ఆదివారం అఫ్జల్‌గంజ్ సిద్దిఅంబర్‌బజార్‌లోని రాజధాని హోటల్‌లో రాజస్తాని ప్రవాసీ సమ్మేళన్ కార్యక్రమంలో కె. మాధవి లత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమ్మేళన్ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల,కామర్స్ అండ్ యూత్ వ్యవహారాల మంత్రి రాజ్‌వర్ధన్ సింగ్ రాథోర్‌కూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమిషనరేట్‌లో వివిధ ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలు,అసెంబ్లీ ఉప ఎన్నికల్లో చేపట్టవల్సిన బందోబస్తు తదితర విధుల గురించి ఆదివారం బంజారహిల్స్‌లోని ఐ.సి.సి.సి. నగర పోలీస్ కమీషనరేట్‌లో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కేంద్ర ఎన్నికల పరిశీలకులతోకల్సి వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు (జనరల్,పోలీస్,ఎక్స్‌పెండిచర్) హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్,సికింద్రాబాద్ జనరల్ అబ్జర్వర్ డా. సరోజ్ కుమార్, హైదరాబాద్ పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ పి. శ్రీవిద్య,పోలీస్ అబ్జర్వర్ శశాంక్ ఆనంద్,ఏక్స్‌పెండిచర్ అబ్జర్వర్ అమిత్ శుక్లా,హైదరాబాద్ పి.సి. ఏక్స్‌పెండిచర్ అబ్జర్వర్ ఎస్.సెంథిల్ కుమారన్,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్,సికింద్రాబాద్ కంటోన్మేంట్ సి.ఈ.ఓ. మధుకర్ నాయక్,నగర పోలీస్ అదనపు కమీషనర్ విక్రం సింగ్ మాన్‌తోపాటు జోనల్ డి.సి.లు,సబ్ నోడల ఏ.సి.లు, తదితరులు పాల్గొని త్వరలో జరిగే లోక్‌సభ సాధారణ ఎన్నికలు,కంటోన్మేంట్ ఉప ఎన్నికల గురించి తీసుకోవల్సిన జాగ్రత్తలు,విధులు,ఏర్పాట్ల గురించి లోతుగా చర్చించారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఏప్రిల్ 28): పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ విజయానికి ఎదురెలేదని, హస్తం సత్తాను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ ప్రముఖ్ టౌన్షిప్ లో స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కథ ముగిసిందని, అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే బీ ఆర్ ఎస్ భూస్థాపితం అయిపోయిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారంటీల హామీలు సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేకుండా శరవేగంగా అమలు చేస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద వారికి న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ చెప్పే మాయమాటను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కూనీ చేశారన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర సంపాదనను పూర్తిగా దోచుకోవడంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఇంటికి పంపారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు.కుల, మతాలను అడ్డం పెట్టుకొని కొన్ని రాజకీయ దుష్ట శక్తులు ఓట్లు అడగడానికి వస్తున్నాయని, అలాంటి దుష్ట శక్తులను నమ్మొద్దన్నారు.తమకు ఓటేసి ఆశీర్వదిస్తే అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె హరిత యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, వుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, దాసరి సుధాకర్‌ఎ రెడ్డి, ల్మటి జెయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపుదామని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం మండల పరిధిలోని మాధాపూర్, కొలనుగూడ, జబ్బార్‌గూడ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు గారడీగా మారాయని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలో ప్రజా పరిపాలనలో విఫలమయ్యారని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణకు న్యాయం జరగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కోరారు. ప్రచారంలో నాయకులు మోఘనాథ్‌రెడ్డి, సామయ్య, బర్కం వెంకటేష్, కొండల్‌రెడ్డి, జంగారెడ్డి,జైపాల్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి విజయం ఖాయం

### - ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి - రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29).... చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎంపీ రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారంటీలను ప్రజలకు అందించాలని కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి నాయకులు రవీందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, మోహన్, మైమూద్, రఘునందన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలి

- లౌకిక శక్తులను గెలిపించాలి
- నేడు మిర్యాలగూడలో సీపీఎం పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం
- విలేకరుల సమావేశంలో జూలకంటి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని, ఇప్పుడు దొంగే దొంగ దొంగ అనే రీతిలో దయ్యాలు, వేదాలు అల్లుతూ మోడీ వ్యవహారం ఉన్నదని ఆరోపించారు. దేశంలో మోడీ పీడ తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తున్నదన్నారు. మోడీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం ఖుని అవుతుందన్నారు. రాముడి, మతం పేరుతో ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసి రాజకీయకంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల, పన్నుల ధరలతో ప్రజలు అల్లడిపోతున్నారన్నారు. 60 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి ధారాదత్తం చేసారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మతం పేరిట మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీలో చేరితే అంతా నిజాయితీ పరులు అవుతున్నారని, ఆ పార్టీలోనే అత్యధిక మంది అభ్యర్థులపై అవినీతి, అక్రమాలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా అప్పుల్లో నెట్టారన్నారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీసే బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలో ఓడించాలన్నారు. ప్రజలు చైత్యన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ నెల 29న మిర్యాలగూడలో పార్లమెంట్ స్థాయి సీపీఎం విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి సహకరించడం పట్ల హర్షం

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కాపుగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చర్చి నిర్మాణం కోసం ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి సహకరించారు. చర్చికి అవసరమైన యూపీవీసీ కిటికీలను రూ. 40 వేలు వెచ్చించి చర్చికి అందజేశారు. దీనితో పలువురు హర్షం వ్యక్తం చేశారు. రేపూరి వెంకటాచారిని అభినందించారు.



## తెలుగుదేశం పార్టీ

# ముఖ్య కార్యకర్తల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్



చండూర్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ సమావేశము చండూరు టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించవలసిన విధి విధానంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో ఎంపీ ఎలక్షన్‌లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో పార్టీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తు లేదన్నారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో పది సంవత్సరాల కెసిఆర్ నియంత పాలన అంతం చేయడంలో టిడిపి కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించారని చెప్పారు.ఏపీ లో జగన్ మళ్ళీ గెలుస్తాడని కెసిఆర్ మాట్లాడడం టిడిపి పై ఉన్న అక్కసు మరోసారి బయటపడింది అన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన కెసిఆర్‌కు బుద్ధి రాలేదు అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదు అన్నారు. టిడిపి అధికారం కోల్పోయి 20 సంవత్సరాలైనా తెలంగాణలో బలమైన క్యాడర్ ఉందని.. బిఆర్ఎస్ అధికారం కోల్పోయి రోజులు గడవక ముందుకే ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ మూడు నెలలకే రైతు రుణమాఫీ చేయలేదని మాట్లాడే అర్హత ఆ పార్టీకి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏ అభ్యర్థికి మద్దతు తెలిపేదాని పై టీడీపీ నియోజకవర్గ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. ఈ సమావేశంలో పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శిమక్కెన అప్పారావు, అధికార ప్రతినిధి ఎండీ.షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, బడుగు లక్ష్మయ్య, ఏర్పుల సుదర్శన్. దోమల వెంకన్న, నెట్టు శ్రీకాంత్, నాయకులు గంట అంజయ్య, పొడుపంగి సైదులు. అవ్వారి సుబ్బారావు, పుప్పాల యాదయ్య, తోకల యాదయ్య, మారగోని పాపయ్య, నల్ల పర్వతాలు, మారుగోని అశోక్ గౌడ్, వర్కాల వెంకటేశం, తడక కోటేశ్వర్, చిన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అంగిరేకుల నాగభూషణం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మదనాపురం సిద్దాల ధశరథ గార్డెన్స్‌లో నసర్లపల్లి గ్రామానికి చెందిన బిక్కెని గోవర్ధన్ – జ్యోతి కుమారుడు సాయి కుమార్ అపర్ణ వివాహానికి కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు నాగభూషణం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి, నెల్వలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్, బండ్ల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గువ్వల. శ్రీనివాస్ రెడ్డి, బిక్కెని గోవర్ధన్, షేక్ ఇమామ్, పల్లె మొగులాన్, నల్ల సైదులు, నల్ల శ్రీశైలం, నల్ల నర్సింహా, నారిమాళ్ళ ఆంజనేయులు, నల్ల శ్రీపాల్, నక్క వెంకటయ్య, నల్ల చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే

# 100 కోట్ల నిధులు మంజూరు

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరెన్నో సంక్షేమ పథకాలు

కేసిఆర్‌కు మరోసారి బుద్ధి చెప్పాలి

భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం మండలకేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సాయిబాబా ఆలయం వద్ద నుండి పోచంపల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన మీటింగ్‌కు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాని కోరారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని మండి పడ్డారు.కేవలం కుటుంబ పాలనే కొనసాగించారని,రాష్ట్ర ప్రజల బాగోగులను గాలికి వదిలేసరని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్‌కు పట్టం కట్టిన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలను అమలు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కాసిరెడ్డి నారాయణ రెడ్డి,నాయకులు గోళి పింగల్ రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,పీఎసీఎస్ చైర్మన్ మెట్ట శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,నాయకులు పంజాల పెంటయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,బెండె ప్రవీన్,పిట్టల శ్రీనివాస్,గద్దం వాసుదేవ రెడ్డి,రాం కొండల్,సోమ శివ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యర్రవరంలో ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన

## కాంగ్రెస్ నాయకులు బాషబోయిన భాస్కర్‌రావు



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : యర్రవరం గ్రామంలో సత్తెమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాషబోయిన భాస్కర్‌రావు శంఖుస్థాపన చేశారు. బాషబోయిన భాస్కర్ రావు తన తల్లిదండ్రులు జానకి రామయ్య, అనసూర్యమ్మల జ్ఞాపకార్ధం రూ.2 లక్షలు విరాళం ప్రకటించారు. మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని ప్రకటించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.